ఆక్రమణల తొలగింపునకు రంగం సిద్ధం

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని గణపవరం, సరిపల్లి, పిప్పర ప్రధాన గ్రామాల్లో ఆక్రమణలు తొలగించడానికి అధికారులు రంగం సిద్ధం చేశారు. బుధవారం సరిపల్లిలో ఆక్రమణల తొలగింపునకు రోడ్డు సరిహద్దుల్లో మార్కింగ్ చేశారు. కొన్నేళ్లుగా ఆక్రమణలు తొలగిస్తారని అనుకుంటున్నా ఇంతవరకూ తొలగింపు కార్యక్రమం లేకపోవడంతో చిన్నపాటి వ్యాపారులకు ఊరటనిచ్చింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రహదారిని వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడం కోసం ఈ ప్రక్రియను ప్రారంభించింది. అయితే స్థానిక వ్యాపారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహశీల్దార్ అప్పారావు తెలిపారు. గణపవరం పరిసర వ్యాపారులతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారి అభిప్రాయాలను తీసుకుంటున్నట్లు చెప్పారు.

సాగునీటి ఎన్నికలు షురూ

ఎన్నో ఆటంకాల నడుమ వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ఎన్నికల సమరానికి ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రెండు పర్యాయాలు ఎన్నికల నోటిఫికేషన్ వాయిదా పడటంతో రైతుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ప్రభుత్వం తాజాగా ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14న వాటర్ యూజర్స్ అసోసియేషన్లకు, 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 20వ తేదీ దాటిన తర్వాత ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లలో ఇరిగేషన్ నిమగ్నమయ్యారు. వివిధ శాఖల సమన్వయానికి జిల్లా అధికారులు ఇప్పటికే సమీక్షలు నిర్వహించి ఎన్నికలకు సన్నద్ధం చేశారు. ఏలూరు జిల్లాలో 2,31,311 మంది, పశ్చిమగోదావరి జిల్లాలో 3.29 లక్షల మంది రైతులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

నోటిఫికేషన్ విడుదల
14న వాటర్ యూజర్స్ అసోసియేషన్, 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు
20వ తేదీ తర్వాత ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు
ఏలూరు జిల్లాలో 2,31,311 మంది, పశ్చిమలో 3.29 లక్షల మంది ఓటర్లు
ఎన్నికల ఏర్పాట్లలో ఇరిగేషన్ అధికారులు నిమగ్నం

ప్రజాశక్తి - భీమవరం

సాగునీటి సంఘాల ఎన్నికలు 2016లో జరిగాయి. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఎన్నికలు జరగలేదు. సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కాలువల ఆధునికీకరణ పనులు పూర్తిగా పడకేశాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించడంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. అయితే సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ తీరుపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అక్టోబర్ 16న సాగునీటి ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించి 40 రోజుల్లో పూర్తి చేస్తామని స్వయంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రకటించారు. అయితే అమలు కాలేదు. మళ్లీ సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన తొలి నోటిఫికేషన్ విడుదల చేసి నవంబర్ 21న ఎన్నికలు నిర్వహణకు సిద్ధం చేశారు. అయితే చివర నిముషంలో వాయిదా వేశారు. చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో సాగునీటి సంఘాల ఎన్నికలు మళ్లీ తెరపైకొచ్చాయి. ఇక ఎటువంటి ఆటంకాలూ లేకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేలా ఇరిగేషన్ అధికారులు ముందుకు సాగుతున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్‌ను, నోటిఫికేషన్‌ను బుధవారం విడుదల చేసింది. ఈ నెల 14న ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జనరల్‌బాడీ సమావేశాలు ఎక్కడ నిర్వహించేది ప్రకటిస్తారు. ఈ నెల 11వ తేదీన టాంటాం ద్వారా గ్రామాల్లో తెలియపర్చగా 14న వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ సాగుతోంది. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎన్నిక సైతం అదే రోజు జరుగుతుంది. 17 డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు జరగనున్నాయి.

ఎన్నికల ప్రక్రియ జరిగేది ఇలా.. ★★★

సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ఎటువంటి ఇబ్బంది లేకుండా ముగిసేలా అధికారులు అన్ని చర్యలూ తీసుకుంటున్నారు. ఏలూరు జిల్లాలో మేజర్-92, మైనర్-251, మీడియం-11 మొత్తం 354 వాటర్ యూజర్ అసోసియేషన్ల ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఆయా ప్రాదేశిక నియోజకవర్గాల్లో మొత్తం 2,31,311 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1,53,333 మంది, మహిళా ఓటర్లు 77,978 మంది ఉన్నారు. ఓటర్లయిన రైతులంతా కలిసి వాటర్ యూజర్స్ అసోసియేషన్ (డబ్ల్యూయుఎ) సభ్యులను ఎన్నుకుంటారు. మేజర్, మీడియం వాటర్ యూజర్స్ అసోసియేషన్ కమిటీలో 12 మంది సభ్యులు ఎన్నికవుతారు. మైనర్ వాటర్ యూజర్స్ అసోసియేషన్కు ఆరుగురు సభ్యులు ఎన్నికవుతారు. ప్రతి కమిటీ నుంచి ఎన్నికైన సభ్యులంతా అందులో ఇద్దరిని ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్గా ఎన్నుకుంటారు. యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్లను ఎన్నికైన వారంతా ఏలూరు జిల్లాలో 14 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు సంబంధించిన ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకుంటారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిడెంట్లంతా కలిసి తమ్మిలేరు, ఎర్రకాలువ రెండు ప్రాజెక్టు కమిటీలకు సంబంధించిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను ఎన్నుకుంటారు. పశ్చిమగోదావరి జిల్లాలో మేజర్ వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రాదేశిక నియోజకవర్గాలు 98, మైనర్ 14 ఉన్నాయి. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు 14, ప్రాజెక్టు కమిటీ ఒకటి ఉంది. ఈ జిల్లాలో మొత్తం 3.29 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో లక్షా 20 వేల మంది మహిళా ఓటర్లు, పురుష ఓటర్లు 2.09 లక్షల మంది ఉన్నారు. వీరంతా వాటర్ యూజర్స్ అసోసియేషన్లను ఎన్నుకుంటారు. వారు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. ఓటర్లు చేతులెత్తే ప్రక్రియ ద్వారా ఎన్నిక నిర్వహిస్తారు. ఎక్కడైనా గందరగోళం ఏర్పడి ఎన్నిక జరగకపోతే ఉన్నతాధికారులు తీసుకునే నిర్ణయం ప్రకారం ముందుకు సాగుతారు.

20వ తేదీ దాటిన తర్వాత ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు ★★★

సంఘాల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. అయితే వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ మాత్రమే విడుదల చేసింది. అయితే ప్రాజెక్ట్ కమిటీల ఎన్నికలకు సంబంధించి ఎటువంటి షెడ్యూలూ ఇంకా విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 20వ తేదీ దాటిన తర్వాత ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

దాదాపు పదవులు పంపకం పూర్తయినట్టే!

సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే కూటమిలో పదవుల పంపకం పూర్తయ్యిందని చెప్పొచ్చు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి సంఘాలు, సహకార సంఘాల పదవులపై గ్రామాల్లో ఒక ఒప్పందానికి వచ్చిన పరిస్థితి ఉంది. దీంతో అనధికారికంగా నీటిసంఘాల కమిటీలకు సంబంధించి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ పదవులతోపాటు, సభ్యుల ఎంపిక జరిగిపోయింది. ఇప్పుడు అదే నాయకులు ఎన్నికల్లో పోటీ చేసి పదవులు చేపట్టనున్నారు. వైసిపి నుంచి ఈ పోటీలో పాల్గొనేందుకు నాయకులు ముందుకు రాని పరిస్థితి కనిపిస్తోంది. వైసిపి జిల్లా నాయకత్వం సైతం సాగునీటి సంఘాల ఎన్నికలపై దృష్టి సారించని పరిస్థితి ఉంది. దీంతో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ అంతా లాంఛనప్రాయంగానే సాగనుంది.

అమరావతిలో బుధవారం ప్రారంభమైన జిల్లా కలెక్టర్ల సదస్సుకు హాజరైన ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్లు వెట్రిసెల్వి, నాగరాణి

13న స్వర్ణాంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి
జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

విజయవాడలో నిర్వహించే స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు జిల్లా నుంచి వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. ఈ నెల 13వ తేదీ శుక్రవారం విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం 13వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ముగుస్తుందన్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ముఖ్యమంత్రి విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రోన్ షో, ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయన్నారు. జిల్లా నుంచి వివిధ వర్గాల ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి, విజయవంతం చేసేందుకు ఇప్పటికే ఎస్ఒపిని, చెక్ లిస్టును రూపొందించి అందరికీ కమ్యునికేట్ చేయడం జరిగిందన్నారు. దీనికి అనుగుణంగా డిఆర్‌డిఎ, మెప్మా, ఫిషరీస్, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్ శాఖల వారీగా అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లా నుండి 13వ తేదీ ఉదయానికి విజయవాడ తీసుకు వెళ్లడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో నరసాపురం ఆర్‌డిఒను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. వారి రాకపోకలకు తగిన రవాణా సౌకర్యాలతో పాటు తగిన వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాట్లకు సూచనలిస్తూ ఇప్పటికే జిల్లా స్థాయి అధికారులు పలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఏర్పాట్ల సమన్వయానికి సంబంధించి భీమవరం కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలను పటిష్టంగా నిర్వహించాలని, సకాలంలో ఏర్పాట్లు పూర్తిచేసి కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు.

ప్రజలకు పరిశుభ్రమైన ఆహారం అందించాలి

జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

ప్రజలకు ఆహార పదార్థాలను అమ్మే వ్యాపారులు పరిశుభ్రమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని లేకుంటే చర్యలు ఉంటాయని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి సంబంధిత వ్యాపారులను హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో కెవిజివిఎం ఆధ్వర్యంలో పాన్ ఇండియా పోస్టాక్ ట్రెయినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ వ్యాపారస్తులు అవగాహన, అనుభవం మాత్రమే గాక భారతీయ ఆహార భద్రత సంస్థ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమమైన పోస్టాక్ కోర్సుల్లో శిక్షణ పొంది ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నాణ్యత, భద్రత, పరిసరాల పరిశుభ్రత కలిగి కలిగి వ్యాపారం చేయాలన్నారు. ఫుడ్ లైసెన్స్ తప్పనిసరిగా పొంది ఉండాలన్నారు. ఫుడ్ సంబంధమైన వ్యాపారాలు చేసేవారు లైసెన్స్, పోస్టాక్ ట్రెయినింగ్ సర్టిఫికెట్ లేకుండా ఆహార పదార్థాల వ్యాపారాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి తినుబండారంలో కల్తీ ఉంటోందని తెలిపారు. అనంతరం జెసి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఒ వెంకటేశ్వర్లు, పోస్టాక్ ట్రెయినింగ్ పార్ట్నర్ కెవిజిఎం కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఆర్ఒ మొగిలి వెంకటేశ్వర్లు, సౌత్ ఇండియా కెవిజివిఎం ఇన్‌ఛార్జి టి.సింధు, సి.మోహన్‌బాబు, జిల్లా టీం హెడ్ వి.మాధవి, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారాలు వేయడం సిగ్గుచేటు

సిపిఎం ఆధ్వర్యాన విద్యుత్ బిల్లుల దహనం

ప్రజాశక్తి - భీమవరం

సామాన్య ప్రజలపై విద్యుత్ అదనపు ఛార్జీల పేరుతో భారాలు వేయడం తగదని, తక్షణం ఈ విధానాన్ని విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు బిల్లులను నిరసిస్తూ బుధవారం పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేసి కరెంటు బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో కరెంట్ ముట్టుకుంటే కాదు కరెంట్ బిల్లులు చూస్తే షాక్ కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదనపు ఛార్జీలు వేయడం వల్ల సామాన్య ప్రజానీకం అల్లాడిపోతున్నారన్నారు. భీమవరంలో సర్వీస్ నంబరు 0801042523లో విద్యుత్ వినియోగం ఖర్చు రూ.27.72 అయితే ఫిక్స్ ఛార్జీ రూ.30, కస్టమర్ ఛార్జీ రూ.25, ఇంధన సర్దుబాటు ఛార్జీ-1 రూ.267.36, ఇంధనం సర్దుబాటు ఛార్జీ-2 రూ.102 కలిపి మొత్తం రూ.447.33 కట్టాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 6 శాతం వినియోగం బిల్లు అయితే 94 శాతం అదనపు భారాలు అని తెలిపారు. 2014 నుంచి వాడుకున్న విద్యుత్‌కు ట్రూఅప్ ఛార్జీలు ఇంకా వేయలేదని ప్రభుత్వం చెబుతోందని, అవి కూడా వేస్తే ప్రజలపై మరింత భారాలు పడతాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఇలాంటి అదనపు ఛార్జీల పేరుతో భారాలు వేశారని గుర్తుచేశారు. ఎన్నికల్లో కూటమిగా ఏర్పడిన టిడిపి, జనసేన, బిజెపిలు రాష్ట్రంలో విద్యుత్ బిల్లులు నియంత్రిస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. విద్యుత్ ఛార్జీలను ఇష్టానుసారం పెంచి ప్రజలపై భారాలు వేయడం తగదన్నారు. ఎన్నికల సమయంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు ఇప్పుడు రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అన్యాయమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలోకి వచ్చాక మరోలా వ్యవహరించడం తగదన్నారు. తక్షణం అదానితో చేసుకున్న ఒప్పందాలను వెంటనే విరమించుకోవాలని, సూపర్ సిక్స్ వాగ్దానాలను ప్రజలకు మేలు చేసేలా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.వైకుంటరావు, నాయకులు ఎం.ఆంజనేయులు, కె.క్రాంతిబాబు, పట్టణ నాయకులు కె.కృష్ణ, వడుగు వెంకటేశ్వరరావు, కె.రత్నకుమారి, నాగరాజు, దత్తు పాల్గొన్నారు.

పాలకోడేరు : తాము అధికారంలోకి వస్తే ఎటువంటి విద్యుత్ భారాలు వేయబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం విద్యుత్ బిల్లులో అదనపు ఛార్జీలు మోపడం సిగ్గుచేటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్ విమర్శించారు. విస్సాకోడేరు సచివాలయం ఎదుట విద్యుత్ భారాలు నిరసిస్తూ విద్యుత్ బిల్లులను సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం దహనం చేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం గోపాలన్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడో వినియోగించుకున్న విద్యుత్‌కు ఇప్పుడు వివిధ ఛార్జీల రూపంలో అధిక మొత్తంలో వసూలు చేయడం సరైంది కాదన్నారు. సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో వేలకు వేలు విద్యుత్ బిల్లులు పెంచడం దుర్మార్గం అన్నారు. తక్షణం ఈ భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శేషాపు అశ్రియ్య, నాయకులు కలిదిండి గోపాలరాజు, బంగారు రాజు, రమణ, ఆనంద్, విద్యుత్ వినియోదారులు పాల్గొన్నారు.

కాళ్ల : రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ ఛార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారం వేయడం దారుణమని సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ అన్నారు. బుధవారం సాయంత్రం ప్రాతళ్లమెరక గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో కరెంటు బిల్లు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ కరెంట్ బిల్లును దహనం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2000లో కరెంటు ఛార్జీలు పెంచినప్పుడు జరిగిన పరిణామాలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. ప్రజలపై ఛార్జీల పేరుతో కరెంటు భారం వేయడం మానుకోవాలన్నారు. లేకుంటే 2000 సంవత్సరం నాటి కరెంటు ఉద్యమాన్ని సిపిఎం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీను, గండికోట వెంకటేశ్వరరావు, దాసి బాలయ్య, తిరుమాని సుబ్బారావు, సామోరు తిరుమాని రామలక్ష్మి, రాజు, రామాంజనేయులు పాల్గొన్నారు.

భీమవరంలో విద్యుత్ బిల్లులు దహనం చేస్తున్న సిపిఎం నేతలు

విద్యుత్ వాహనం అందజేత అభినందనీయం

నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ప్రొఫెసర్ రమణారావు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఎపి నిట్ విద్యార్థుల సౌకర్యార్థం తాడేపల్లిగూడెం కెనరా బ్యాంక్ అధికారులు విద్యుత్ వాహనాన్ని అందజేయడం అభినందనీయమని నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్‌వి.రమణారావు కొనియాడారు. కెనరా బ్యాంక్ తాడేపల్లిగూడెం బ్రాంచి అధికారులు రూ.9 లక్షల విలువైన విద్యుత్ వాహనాన్ని బుధవారం నిట్ కళాశాలకు విరాళంగా అందజేశారు. ఆ వాహనాన్ని ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ రమణారావు ప్రారంభించి మాట్లాడారు. నిట్ అభివృద్ధిలో దాతలు కూడా భాగస్వాములు కావడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యుత్ వాహనాన్ని అందజేసిన కెనరా బ్యాంక్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ వాహనాన్ని విద్యార్థుల కోసం వినియోగిస్తామని, విద్యార్థులు వసతి గృహాల నుంచి తరగతి గదులకు, అక్కడి నుంచి తిరిగి మళ్లీ వసతి గృహాలకు రాకపోకలు సాగించేందుకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్, సర్కిల్ హెడ్ (విజయవాడ) సిజె.విజయలక్ష్మి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (భీమవరం) రామచంద్ర, తాడేపల్లిగూడెం బ్రాంచి మేనేజర్ ఎస్.జనార్దన్‌రెడ్డి, డీన్‌లు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు వారు విరాళంగా ఇచ్చిన విద్యుత్ వాహనం

వాతావరణంలో మార్పులు.. అన్నదాత ఆందోళన

ప్రజాశక్తి - మొగల్తూరు

వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల ప్రభావంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వరి కోతలు పూర్తి చేసిన రైతులు పనలను రోడ్లపైకి, సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తున్నారు. మొగల్తూరులో పాలకమ్మ చెరువు కోట ప్రాంతంలో కోసిన వరి పనలను జాతీయ రహదారిపై ఆరబెట్టి ఒబ్బిడి చేస్తున్నారు. దీంతో మాసూలు చేసేందుకు వ్యయం భారీగా పెరుగుతోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేరళ ప్రభుత్వంపై కక్షసాధింపు తగదు

సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్

ప్రజాశక్తి - భీమవరం

కేరళలోని కమ్యూనిస్టు వామపక్ష ప్రభుత్వంపై, ప్రజల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షసాధింపు వైఖరి తగదని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. కేరళ రాష్ట్రానికి కేంద్రం బిజెపి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రైతు, కార్మిక ప్రజాసంఘాలు చేస్తున్న నిరసనల్లో భాగంగా భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ కేరళలోని వామపక్ష ప్రభుత్వం ఆదర్శవంతమైన పాలన అందిస్తోందన్నారు. అటువంటి వామపక్ష ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ కుట్రతో రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా ఆర్థికంగా దెబ్బతీయాలని చూస్తోందని విమర్శించారు. ఆ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో వరదలకు కొండ చర్యలు విరిగిపడి వేల మంది చనిపోయారని, వేలకోట్ల రూపాయల నష్టం జరిగిందని దీనిపై ప్రపంచం అంతా స్పందించినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రజల ఆస్తులను ప్రయివేటు వ్యక్తులకు ధారపోస్తూ, ప్రజలపై భారాలు వేస్తూ రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న బిజెపి, మోడీ విధానాలను ప్రజలంతా వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడారు. రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, కౌలురైతు సంఘాల నాయకులు బి.వాసుదేవరావు, బి.జార్జి, ఎం.ఆంజనేయులు, ఎం.వైకుంఠరావు, టి.రాము, డి.త్రిమూర్తులు, పి.మృత్యుంజయ, జి.నాగేశ్వరరావు, గోపాలకృష్ణంరాజు, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భీమవరంలో నిరసన తెలియజేస్తున్న నేతలు

మురుగు సమస్యను పరిష్కరించాలి

సిపిఎం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - నరసాపురం

మోడీ వంతెన వద్ద దర్భరేవు డ్రెయిన్‌లో పూడికతీసి మురుగు సమస్యను పరిష్కరించి, పంట పొలాలను కాపాడాలని ఎల్‌బి.చర్ల, మోడీ గ్రామాల రైతులు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ దర్భరేవు డ్రెయిన్ పరిధిలో పది వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఇవి రెండు పంటలు పండే భూములు. మురుగు లాగాక పోవడంతో రైతులు పంట నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ పూడుకుపోయి మురుగునీరు లాగకపోవడం ప్రధాన సమస్య అన్నారు. దర్భరేవు డ్రెయిన్‌పై మొగల్తూరు మండలం కొత్తకాయలతిప్ప వద్ద స్లూయిస్ లేకపోవడం వల్ల రైతులు పంటలు నష్టపోయి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇది నారుమడుల సీజన్ అని, నారు వేసే పరిస్థితి లేదని తెలిపారు. సత్తిరాజుకోడు, పాపిడికోడు ఈ రెండు మురుగు కాలువలను నేరుగా గోదావరిలో కలపాలని, మొగల్తూరు వైపు కొత్త కాయల తిప్ప వద్ద స్లూయిస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంగాని వడ్డీకాసులు, తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు, మల్లుల నాగరాజు, గుబ్బల సత్యనారాయణ, జల్లి వంశీ, తిరుమాని సత్యనారాయణ, మామిడిశెట్టి సత్యనారాయణ, కోడి వెంకటేశ్వర్లు, బైనపాలెం పండు, గుబ్బల స్వామి, గుబ్బల చంద్రశేఖర్, తిరుమలశెట్టి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, రైతులు

శరీర సౌష్టవం క్రీడలతోనే సాధ్యం : మంత్రి నిమ్మల

ప్రజాశక్తి - పెనుమంట్ర

శరీర సౌష్టవం పెంపొందించుకోవాలంటే క్రీడల వల్లే సాధ్యమని జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం అర్ధరాత్రి రాష్ట్ర అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగాయి. పోటీల ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో బాగా రాణించాలని కోరారు. బహుళ ప్రయోజనాలు కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏషియన్ గేమ్స్ నిర్వహించినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అవినీతిమయం చేసిందని విమర్శించారు. జెడ్‌పి ఛైర్మన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ తాను చదువుకున్న రోజుల్లో లాంగ్ జంప్ క్రీడా పోటీల్లో పాల్గొన్నానని చెప్పారు. ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ మాట్లాడుతూ మార్టేరులో మల్టిపుల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, వైఎంసిఎ అధ్యక్షులు చిర్ల బాలాజీ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పురుషుల విభాగంలో విన్నర్‌గా తూర్పుగోదావరి జిల్లా, రన్నర్‌గా అనంతపురం జిల్లా, థర్డ్ ప్లేస్‌లో చిత్తూరు జిల్లా నిలిచారు. అలాగే మహిళల విభాగంలో విన్నర్‌గా విశాఖపట్నం జిల్లా, రన్నర్‌గా పశ్చిమగోదావరి జిల్లా, థర్డ్ తూర్పుగోదావరి జిల్లా క్రీడాకారులు నిలిచారు. వీరికి బహుమతులు ప్రదానం చేశారు.

జెసిని కలిసిన ఎంఎల్‌సి గోపీమూర్తి

ప్రజాశక్తి - భీమవరం

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి భీమవరం కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెసికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి గోపీమూర్తి ఉపాధ్యాయులకు సంబంధించి పలు విషయాలను జెసితో ప్రస్తావించారు.

పాలకొల్లు ఎజిపిగా తులసీ వీరదాసు నియామకం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు నూతన ఎజిపిగా బుధవారం సీనియర్ న్యాయవాది అడ్డాల తులసీ వీరదాసు నియమితులయ్యారు. ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పాలకొల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి, కార్యవర్గం, బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు ఆవరణలో శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అభినందనలు తెలిపిన న్యాయవాదుల్లో ఇల్ల శివ సాంబ మూర్తి, కుక్కల రాంబాబు, వీరా జయ రామాంజనేయులు, రాపాక ప్రభాకర్, సింహ ఉన్నారు.

గోపీమూర్తి విజయంపై అంబరాన్నంటిన సంబరాలు

ప్రజాశక్తి - పాలకోడేరు

తహశీల్దార్‌కు స్వీట్స్ అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో బొర్రా గోపీమూర్తి ఎంఎల్‌సిగా గెలుపొందడంతో పాలకోడేరులో బుధవారం సంబరాలు అంబరాన్ని అంటాయి. ఎంఎల్‌సిగా గోపీమూర్తి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలకోడేరు యుటిఎఫ్ మండల కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు, ప్రభుత్వ కార్యాలయ సిబ్బందికి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వి.రమణరాజు, కె.త్రిమూర్తులు మాట్లాడుతూ ఎంఎల్‌సి గోపీమూర్తి విజయానికి తోడ్పాటును అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న పిడిఎఫ్‌కు పట్టం కట్టడం అభినందనీయమన్నారు. ఒక సామాన్య ఉపాధ్యాయుడిని శాసనమండలిలో ఎంఎల్‌సిగా కూర్చోబెట్టిన ఆదిరి ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బి.వి.కృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ బి.వి.రామరాజు, బొర్రా శ్రీనివాసరావు, ఎం.ఎం.పాషా, ఎం.సురేష్ వర్మ, బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి గోపీమూర్తిని కలిసిన డివైఇఒ, ఎంఇఒ

భీమవరం : ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తిని ఇన్‌ఛార్జి డివైఇఒ నక్క శ్రీనివాస్, భీమవరం ఎంఇఒ వేంద్ర వెంకటేశ్వరరావు బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలోని పిడిఎఫ్ ఛాంబర్‌లో ఎంఎల్‌సి గోపీమూర్తిని వారు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ఎస్.విజయరామరాజు, జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, పాలకోడేరు మండల ప్రధాన కార్యదర్శి కె.త్రిమూర్తులు, చింతపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రతపై అవగాహనా ర్యాలీ

గణపవరం: ఆరోగ్య భద్రతపై మండలంలోని అప్పన్నపేట, చిలకంపాడు గ్రామాల్లో బుధవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ అధికారి వై.పి.లక్ష్మణరావు మాట్లాడుతూ ఆరోగ్య నియమాలను పాటించి, ఆరోగ్య భద్రతను కాపాడుకోవాలని అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రంతో వ్యాధులను దూరం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిప్పర ప్రాథమిక ఆసుపత్రికి చెందిన ఆరోగ్య విస్తరణాధికారి బి.వెంకటేశ్వరరావు, ఆరోగ్య సహాయకులు ఆదినారాయణ, ఎంఎల్‌హెచ్‌పి దుర్గారావు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు యేసమ్మ, కందలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఇంటి, నీటి పన్నులు సకాలంలో చెల్లించాలి'

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్ను సకాలంలో చెల్లించి పురపాలక సంఘానికి సహకరించాలని తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి శానిటేషన్ సిబ్బందికి అందించడం ద్వారా శీతాకాలంలో వ్యాధుల బారిన పడకుండా ఉంటామని తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణ ప్రాంతాల్లో జంగిల్ క్లియరెన్స్ చేసే మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ స్థలం పరిశీలన

నరసాపురం : నరసాపురం పట్టణంలోని 18వ వార్డు బాలంచంద్ర మౌలేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఎన్నో ఏళ్లుగా మున్సిపల్ స్థలంలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండి ఉండేది. దీంతో ఆ ప్రాంత వాసులు దోమలు, పాములతో ఇబ్బందులు పడేవారు. దీంతో ఈ ప్రాంత వాసులు విషయాన్ని నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్ ఆ స్థలంలో పిచ్చి మొక్కలు, డొంకలు పూర్తిగా తొలగించి శుభ్ర పరిచారు. బుధవారం స్థలాన్ని కమిషనర్ అంజయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ వేంద్ర ప్రసాద్ పాత్రుడు, సానిటరీ మేస్త్రి కిషోర్, రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

మొగల్తూరు : మండలంలోని గ్రామాలలో ఉపాధి హామీ చట్టంలో చేపట్టిన పనులపై ఇటీవల సామాజిక తనిఖీ నిర్వహించారు. ఆయా తనిఖీల్లో గుర్తించిన నివేదికలను గ్రామసభలలో నివేదికలను చదివి వినిపించేందుకు ఈనెల 12 నుంచి గ్రామసభలు నిర్వహించనున్నామని ఎంపిడిఒ సిహెచ్.త్రిభువనాని తెలిపారు. 12వ తేదీన మొగల్తూరు, పేరుపాలెం సౌత్, కాళీపట్నం తూర్పు, రామన్నపాలెం, కాళీపట్నం పడమర, పేరుపాలెం నార్త్, 14వ తేదీన ముత్యాలపల్లి, 15న కేపీ పాలెం నార్త్, 16న కొత్తల, వారతిప్ప, పాతపాడు, 18న మోడి, జగన్నాధపురం, 19న కొత్తపాలెం, శేరేపాలెం, కేపీ పాలెం సౌత్‌లలో గ్రామసభలు నిర్వహించనున్నామన్నారు.

13 నుంచి రెవెన్యూ సదస్సులు

ఉండి : మండలంలో ఈనెల 13 నుంచి రీ సర్వేకి సంబంధించిన రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఉండి మండల తహశీల్దార్ కాండి నాగార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ శుక్రవారం మండలంలోని ఎన్‌ఆర్‌పి అగ్రహారం, 16వ తేదీన ఆరేడు, 17న మహదేవపట్నం, 18న ఉప్పులూరు, 19 పాందువ్వ, 20న ఉండి, 21న చెరుకువాడ, 23న కలిసిపూడి, 24న ఉత్తమాల, కలిగొట్ల, 26న కోలమూరు, 27న పాములపర్రు, 28న యండగండి, 30న ఉనుదుర్రు, 31న చిలుకూరు, వెలువర్రు, జనవరి 2న వాండ్రం, 3న పెదపుల్లేరు, 4న చినపుల్లేరు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో ఆయన కోరారు.

మొగల్తూరు : భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 13 నుంచి 2025 జనవరి 3వ తేదీ వరకు నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కె.రాజకిషోర్ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భూ సమస్యలు, రీ సర్వే సమస్యలపై సంబంధిత వ్యక్తులు దరఖాస్తులు అందజేస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. రైతులు, ప్రజలు ఈసదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

12, 13న సర్పంచులకు శిక్షణ

నరసాపురం : ఎంపిడిఒ కార్యాలయంలో ఈనెల 12 నుంచి మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జివిఎస్ రామకృష్ణరాజు తెలిపారు. 12, 13 తేదీల్లో ప్రభుత్వ మహిళా సంరక్షణ, ఇంజనీరింగ్, ఎనర్జీ పశువర్ధక, 17, 18 తేదీల్లో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, 19, 20న డిజిటల్ అసిస్టెంట్, సర్వేయర్, మత్స్య, వ్యవసాయ, వైద్య సచివాలయ సిబ్బంది, గ్రామ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు.

ఆకివీడు: మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు' అన్న అంశంపై నాలుగు రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపిడిఒ డి.సుహాసిని తెలిపారు. మొత్తం శిక్షణ పొందే 148 మంది ప్రతినిధులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈనెల 12, 13వ తేదీల్లో మొదటి బ్యాచ్, 14, 15 తేదీల్లో రెండో బ్యాచ్ శిక్షణ ఉంటుందన్నారు. మొదటి బ్యాచ్‌లో 44 మంది ప్రతినిధులకు శిక్షణ ఉంటుందన్నారు. రెండవ బ్యాచ్‌లో 84 మందికి ఈ శిక్షణ ఇస్తామన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా తరగతులు

తణుకు రూరల్ : సుస్థిర అభివృద్ధి, లక్ష్యాలపై మండల స్థాయి అధికారులకు, సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తణుకు ఎంపిడిఒ ఆర్.లోహిత్ జయసాగర్ తెలిపారు. మొదటి బ్యాచ్ ఈనెల 12, 13 తేదీల్లో, రెండో బ్యాచ్ ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు.

చేపల వేటకు వెళ్లి..

నేరాలు - ఘోరాలు

మొగల్తూరు : ఉప్పుటేరులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతిచెందిన సంఘటనపై బుధవారం కేసు నమోదు చేశామని ఎస్ఐ జి.వాసు తెలిపారు. సంఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పేరుపాలెం సౌత్ పంచాయతీ లైన్ పల్లవ పాలానికి చెందిన తిరుమని నిరంజన్ రావు(24) మంగళవారం సాయంత్రం గ్రామంలోని ఉప్పుటేరులో చేపలవేటకు వెళ్లారు. మరుసటి రోజు ఉదయం వరకు ఇంటికి రాకపోవడంతో ఉప్పుటేరులో గాలించగా ఆయన మృతదేహం లభ్యం అయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. దీనిపై నిరంజన్ రావు తండ్రి వెద్దేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

తహశీల్దార్ కనకరాజు, ఎడి నాగరాజు

ప్రజాశక్తి - ఆచంట

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ జి.కనకరాజు, వ్యవసాయ అధికారి బి.నాగరాజు తెలిపారు. బుధవారం ఇరువురు ధాన్యం రాశులను పరిశీలించి, రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ మండలంలోని సార్వా సాగులో 10, 15 ఎకరాలలో వరి పంట సాగు చేస్తుండగా ఇప్పటి వరకు 3,820 ఎకరాలలో కోతలు పూర్తికాగా 9550 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. ఇప్పటి వరకు 8837 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుసేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులందరూ త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సార్వా ధాన్యం కొనుగోలు నిమిత్తం 5 లక్షల గోనె సంచులకు గాను ఇప్పటి వరకు 3 లక్షల 65 వేల గోనె సంచులు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. గోనె సంచుల కొరత లేదని మండల తహశీల్దార్ జి.కనకరాజు తెలిపారు. మండలంలోని రైతులెవ్వరికీ ఇబ్బంది కలగకుండా గ్రామస్థాయి నుంచి మండల స్థాయి అధికారులందరూ రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని సేకరించి, రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామన్నారు.

నాణ్యమైన గోనె సంచులు అందుబాటులో ఉంచాలి : ఎంపిపి

రైతులకు ఇబ్బంది కలగకుండా నాణ్యతతో కూడిన గోనెసంచులను అందుబాటులో ఉంచాలని ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. కోతకు వచ్చిన పంటను కోయకుండా వాయిదా వేసుకోవాలని సూచించారు. ఒబ్బిడి చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించుకోవాలని సూచించారు. వైస్ ఎంపిపి తాళం శ్రీనివాసరావు మాట్లాడుతూ పంట కాలువలలో చెత్తాచెదారాన్ని తొలగించి, దాల్వా పంటకు సమృద్ధిగా పంట కాలువలకు నీరు అందించాలని సూచించారు. వాతావరణం అనుకూలించకపోవడంతో తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రగుప్పుల నాగరాజు, ఎంపిటిసి బాలం లీల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ధాన్యం రాశులను పరిశీలిస్తున్న తహశీల్దార్, ఎడి

సోమన్న చెరువును రజక వృత్తిదారులకివ్వాలి

రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి మడక రాజు

తాడేపల్లిగూడెం : మండలంలోని మెట్ట ఉప్పరగూడెం పంచాయతీ ఇంటుకులగుంట గ్రామంలో ఉన్న ఐదెకరాల నలబై సెంట్ల చెరువును రజక వృత్తిదారులకు అప్పజెప్పాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి మడకా రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజకవృత్తిదారులకి కేటాయించిన సోమన్న చెరువును రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి మడకా రాజు, జిల్లా కమిటీ సభ్యులు యండమూరి నాగేంద్రలు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి మడకా రాజు మాట్లాడుతూ సోమన్న చెరువును రజక వృత్తిదారులకు కేటాయించినప్పుడు ఐదెకరాల 40 సెంట్లు ఉండేదని, నీటిమట్టం మూడు ఎకరాల 40 సెంట్లు ఉండేదని, గట్లు ఏడు గజాల వెడల్పున చెరువు చుట్టూ ఉండేదని ఆయన అన్నారు. ఈరోజున కూటమి ప్రభుత్వాధికారుల లెక్కలు చూస్తే రెండు ఎకరాల 10 సెంట్లు మాత్రమే ఉందని చెప్పారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలో ఉన్న మూడు గ్రామాల్లో రజకులు వృత్తి చేసుకుంటూ ఆ చెరువుల మీద ఆధారపడి జీవిస్తున్నారని ఆయన అన్నారు. అటువంటి రజకుల్ని కూటమి ప్రభుత్వం ఏమి చేయాలని ఆలోచిస్తుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి గతంలో చెరువు ఎంత అయితే ఉందో సర్వే చేసి రజక వృత్తిదారులకు అప్పచెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండలంలో ఉన్నటువంటి 32 గ్రామాల రజకుల్ని ఐక్యం చేసి, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యండమూరి నాగేంద్ర, వరలక్ష్మి, భువనగిరి పాపారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాజు



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడిపి నాయకులు

మొగల్తూరులో టిడిపి సభ్యత్వ నమోదు

మొగల్తూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల నమ్మకంతో ప్రజలు టిడిపి సభ్యత్వ నమోదుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు గుబ్బల నాగరాజు అన్నారు. మొగల్తూరు పంచాయతీ పెద్ద పల్లవపాలెంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే మొగల్తూరు మండలంలో లక్ష్యానికి చేరువగా నమోదు పూర్తయిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి కలిదిండి కుమార్ బాబు, పాల రాంబాబు, చెల్లుబోయిన పెద్దిరాజు, మామిడిశెట్టి సత్యనారాయణ, కొప్పాడ రామారావు, చిప్పల కుశరాజు ఉన్నారు.

చురుగ్గా రహదారి నిర్మాణ పనులు

మొగల్తూరు : మండలంలోని ముత్యాలపల్లి నుంచి పేరుపాలెం వరకు చేపట్టిన రహదారి నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. గత ప్రభుత్వంలో సుమారు రూ.18 కోట్లతో పనులు చేపట్టారు. పేరుపాలెంలో కొంతమేర నిర్మాణం చేసిన మిగిలిన ప్రాంతాలలో పనులు నిలిపివేశారు. ఇటీవల తిరిగి పనులు చేపట్టారు. ముత్యాలపల్లి నుంచి మోడీ మీదుగా పేరుపాలెం నార్త్ వరకు ఉన్న రహదారిని తారు రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నారు.

ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచి సుబ్బారావు

కాళ్ల : దొడ్డనపూడి గ్రామానికి చెందిన ప్రమాద బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం సర్పంచి కొల్లి సుబ్బారావు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. దొడ్డనపూడి గ్రామానికి చెందిన సన్నిధి ప్రభ, కాళ్ల గ్రామానికి చెందిన కొల్లి అయ్యప్ప ఇటీవల తాపీ పనిచేస్తూ ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడిపోవటంతో గాయలపాలై భీమవరం వర్మ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచి కొల్లి సుబ్బారావు వారిని పరామర్శించారు. వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

'గ్లోబల్ ఫౌండేషన్ సేవలు ఎనలేనివి'



మందులు అందజేస్తున్న యోగేంద్ర కుమార్

పాలకోడేరు : ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో అనేక గ్రామాలను దత్తత చేసుకొని అమెరికాకు చెందిన గ్లోబల్ ఫౌండేషన్ ప్రజలకు అందిస్తున్న సేవలు ఎనలేనివని పలువురు వక్తలు కొనియాడారు. పాలకోడేరులోని సొసైటీ ఆవరణలో గ్లోబల్ ఫౌండేషన్ సౌజన్యంతో పాలకోడేరు క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. వేమగిరికి చెందిన పరమహంస యోగానంద నేత్రాలయ వైద్యులు వైద్య సేవలు అందజేశారు. సుమారు 336 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఫౌండేషన్ ఇన్‌ఛార్జి నడింపల్లి వెంకటరామరాజు, మంతెన యోగేంద్ర కుమార్(బాబు), సర్పంచి ఇంజట్టి మరియమ్మ, లక్ష్మీపతి రాజు, చేకూరి రాజశేఖర్ రాజు, పాలకోడేరు క్షత్రియ సేవా సమితి సభ్యులు గాదిరాజు వెంకట కృష్ణంరాజు, మంతెన ఓంకార వర్మ, కునదరాజు అర్జునరాజు, గాజరాజు కృష్ణంరాజు(హేచరీ బాబు), రిటైర్డ్ ఉపాధ్యాయురాలు గొట్టుముక్కల భారతి, క్షత్రియ సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'మోహన్ బాబును అరెస్టు చేయాలి'

తాడేపల్లిగూడెం : సినీనటుడు మోహన్ బాబు ఇంట్లో జరుగుతున్న వివాదాలను కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులు టివి 9 రిపోర్టర్ రంజిత్, వీడియో జర్నలిస్టు సూర్యపై మోహన్ బాబు దాడి చేయడాన్ని తాడేపల్లిగూడెం జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. తన కుటుంబంలో తలెత్తిన వివాదాన్ని పరిష్కరించుకోవడం కోసం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన నేపథ్యంలో మీడియా కవరేజ్‌కి వెళ్లగా జర్నలిస్టులపై మోహన్ బాబు భౌతిక దాడులకు దిగడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. చర్యలు తీసుకోవాలని అన్నారు.

'రేపు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక'

నరసాపురం : పట్టణంలోని సబ్ స్టేషన్ వద్ద ఈనెల 13న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఇపిడిసిఎల్ నరసాపురం ఇఇ కె.మధుకుమార్ చెప్పారు. ఈ కార్యక్రమానికి వేదిక ఛైర్మన్ సత్యనారాయణ, విద్యుత్ సాంకేతిక సభ్యులు ఎస్.మణి కూడా హాజరవుతారన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు మీటర్ రీడింగ్, లోఓల్టేజ్, అధిక బిల్లులు, విద్యుత్ కనెక్షన్‌లకు సంబంధించిన సమస్యల్ని తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు.

14 నుంచి నీటి సంఘాల ఎన్నిక

ప్రజాశక్తి - ఆకివీడు

మండలంలో నీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అయిందని తహశీల్దార్ నండూరి వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈమేరకు ఇప్పటికే ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన చెప్పారు. మండలంలో ఆరు నీటి సంఘాలకు ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఆకివీడు, అయిభీమవరం, కోళ్లపర్రు, కుప్పనపూడి సిద్దాపురం, పెదకాపవరం సంఘాలు ఉన్నాయి. మొత్తం ఆరు సంఘాలకు కలిపి 13,827 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు.

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కొవ్వూరు వారి కోర్టులో
O.S.No. 516/2014

Between:
S. సూర్య వెంకట రమ సత్యనారాయణ ...వాది
మరియు
శెట్టి మీనాక్షి & 2 ఇతరులు ...ప్రతివాది

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన శ్రీ శెట్టి అరుణ్ సాయి కి రిజిస్టర్ పోస్ట్ మరియు కోర్టు వారి ద్వారా సమన్లు అమలు కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు సబ్స్టిట్యూట్ సర్వీస్ ద్వారా ది. **16-12-2024** వ తేదీన వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం **10.30** గంటలకు, శ్రీ శెట్టి అరుణ్ సాయి S/o. శ్రీనివాసు (లేటు), వయస్సు 22 సంవత్సరాలు,హిందూ, పురుషుడు, R/o.D.No.13-5-/1. గుంటూరు వారి వీధి వెంకట్రామ థియేటర్ దగ్గర, పంతురు, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా, అనువారి స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని శ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) కొవ్వూరు వారి కోర్టు నందు హాజరు కావవలసి ఉన్నదని, అలా కాని పక్షమున మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పి.సూర్యనారాయణ
న్యాయవాది,నిడదవోలు
సెల్.9849682517

ప్రకటన
మహారాజశ్రీ IIవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ 1st క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, భీమవరం
I.A.No.202/2024 in O.S.No.322/2021

Between:
వాది : మేడపాటి రోజా
ప్రతివాదులు : కొల్లి సుందరం, కొల్లి ప్రఖ్యాత్
1వ రెస్పాండెంటు : కొల్లి సుందరం, S/o.చిరంజీవి, Panchasila Enclave, Road No.10, Flat No.271, Kutbullapur, జీడిమెట్ల, తెలంగాణ స్టేట్.
2వ రెస్పాండెంటు : కొల్లి ప్రఖ్యాత్, S/o.సుందరం, Panchasila Enclave, Road No.10, Flat No.271, Kutbullapur, జీడిమెట్ల, తెలంగాణ స్టేట్.

పై నెంబరు I.A.No.202/2024 in O.S.No.322/2021లో శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము 1,2 రెస్పాండెంట్లు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపినను అందుకొనలేదు. సదరు I.A.No.202/2024 in O.S.No.322/2021 లో ది.**8-1-2025** తేది వాయిదా అయివున్నది. సదరు తేది ఉదయం 10.30 గంటలకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై తమ సంజాయిషీ తెలుపుకోగలరు. లేనియడల మీపై పరోక్షముగా తీర్మానించబడునని తెలియచేయడమైనది.

ఎస్.కె.రోషన్,అడ్వకేట్
భీమవరం | భీమవరం, ప.గో.జిల్లా.
తేది.11-12-2024 సెల్: 9441750986

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో
O.S.No.478/2023

Between:
నత్తా గంగావర్ధనరావు ...వాది
And
పితాని వెంకట ప్రసాద్ వగైరా ...ప్రతివాద్లు
1వ ప్రతివాది : పితాని వెంకట ప్రసాద్, S/o.భీమేశ్వరరావు, R/o.గుంపర్రు, యలమంచిలి మండలం, ప్రస్తుతం, డోరునెం.3-5-7/28/7, తణుకు, ప.గో.జిల్లా.
2వ ప్రతివాది : పితాని దివ్యశ్రీ, W/o.వెంకట ప్రసాద్, R/o.గుంపర్రు, యలమంచిలి మండలం, ప్రస్తుతం, డోరునెం.3-5-7/28/7, తణుకు, ప.గో.జిల్లా.

వాది చేయించిన ప్రకటన

పై నెంబరు దావాలో 1,2 ప్రతివాదులైన మీరు దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని I.A.2/2024, Dt.18-11-2024 శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ పత్రికా ప్రకటన ద్వారా మీపై దావా సమన్లు అమలు జరుపుటకు గాను ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి **30 రోజులలోపుగా** మీరు శ్రీకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, అడ్వకేటు గారు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనిఎడల సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

ఎ.బాలరాజు
తణుకు | అడ్వకేటు, తణుకు
తేది.12-12-2024 సెల్: 9493955405

నగరపాలక సంస్థ - ఏలూరు

ఓపెన్ ఆక్షన్ కమ్ సీల్డ్ బిడ్స్

Roc.No.5888/2009/E1 తేది.10-12-2024

కమీషనరు, నగరపాలక సంస్థ, ఏలూరు వారిచే దిగువ తెలుపబడిన సామగ్రిని విక్రయించుటకు గాను ఓపెన్ ఆక్షన్ కం సీల్డ్ బిడ్స్‌ను నగరపాలక సంస్థ కార్యాలయము ఇంజనీరింగు సెక్షన్ నందు క్రింద తెలుపబడిన సమయములో జరుపబడును.

వ.నెం.	పని వివరము	షెడ్యూలు ఖరీదు (రూ ll లలో) అన్ని ట్యాక్స్‌లు కలిపి
1	Action for Old Vehicle Scrap Materials at Vehicle Depo in MCE	Rs.2,000/-

ఆశక్తి కలిగిన అభ్యర్థులు వారి యొక్క పాన్‌కార్డు నకలను (రెండు ప్రక్కల) జత పరిచి షెడ్యూలును నగరపాలక సంస్థ నుండి **ది.12-12-2024 నుండి ది.19-12-2024 సమయము 5.00 P.M వరకు** పొందవచ్చును. ఇందు నిమిత్తం నిర్ణయించిన బిడ్ సెక్యూరిటీ విలువ **రూ.58,500/-** టెండరు నందు పాల్గొనదలచిన వారు మరియు ఆక్షను నందు పాల్గొనదలచిన వారు కూడా షెడ్యూలును విడివిడిగా తప్పనిసరిగా కొనుగోలు చేయవలెను.
సీల్డ్ బిడ్స్ స్వీకరించుటకు ఆఖరు తేది.20-12-2024 సమయము 1.00 P.M వరకు
ఓపెన్ ఆక్షను జరుపబడు తేది.20-12-2024 సమయము 4.00 P.M (మధ్యాహ్నం)
ఓపెన్ ఆక్షను అయిన తరువాత ది.20-12-2024న టెండరుదారుల సమక్షములో తెరువబడును.

సం/- కమీషనరు, నగరపాలక సంస్థ, ఏలూరు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం

కాళ్ళకూరు గ్రామం, కాళ్ళ మండలం, ప.గో.జిల్లా. 08816-245341, సెల్ : 8985244445

షార్ట్ కొటేషన్ ప్రకటన

ఆర్.సి.సంఖ్య : 45 /2024 తేదీ: 11-12-2024

శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, కాళ్ళకూరు వార్కి ఈ క్రింది తెల్పిన ఐటమ్స్‌నకు కొటేషన్ ద్వారా కోరబడుచున్నవి.

వ. నెం.	వివరములు	టెండరు స్వభావం	కాలపరిమితి	కొటేషన్ దాఖలు చేయుటకు ఆఖరు తేదీ సమయం	కొటేషన్ తెరచు తేదీ/సమయం
1.	ముక్కోటి ఏకాదశి సందర్భముగా Q లైన్స్ వేయుటకు అవసరమైన సర్వే బాదులు, గేడలు సప్లయి చేయుట	కొటేషన్	ది.08-01-2025 నుండి 3 రోజులు	18-12-2024 ఉదయం 10.00 గ.ల వరకు	18-12-2024 ఉదయం 10.30 గ.లకు
2	ముక్కోటి ఏకాదశి సందర్భముగా దేవాలయము ఆవరణలో పార్కింగ్ స్థలము నందు పెండాల్స్ వెయిట	కొటేషన్	ది.08-01-2025 నుండి 3 రోజులు	18-12-2024 ఉదయం 10.00 గ.ల వరకు	18-12-2024 ఉదయం 10.30 గ.లకు
3.	ముక్కోటి ఏకాదశి సందర్భముగా దేవాలయము ఆవరణలో ఉత్తరద్వారము నందు విద్యుత్ అలంకరణ చేయుట	కొటేషన్	ది.08-01-2025 నుండి 3 రోజులు	18-12-2024 ఉదయం 10.00 గ.ల వరకు	18-12-2024 ఉదయం 10.30 గ.లకు
4	ముక్కోటి ఏకాదశి సందర్భముగా Q లైన్స్ వేయుటకు, తీయుటకు వగైరా పనులు చేయుటకు	కొటేషన్	ది.08-01-2025 నుండి 3 రోజులు	18-12-2024 ఉదయం 10.00 గ.ల వరకు	18-12-2024 ఉదయం 10.30 గ.లకు
5	ది.11-01-2025 కూడారై పూజ సందర్భంగా అవసరమైన కూడారై ప్రసాదము పాత్రలు (స్టీల్ పాత్రలు) సప్లయి చేయుట	కొటేషన్	ది.08-01-2025 నుండి 3 రోజులు	18-12-2024 ఉదయం 10.00 గ.ల వరకు	18-12-2024 ఉదయం 10.30 గ.లకు

ఇతర వివరములకు దేవాలయ కార్యాలయం పని వేళల యందు సంప్రదించగలరు.
ది.11-12-2024. కాళ్ళకూరు, కార్యనిర్వహణాధికారి

ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం మండలం, రుస్తుంబాదా గ్రామానికి చెందిన యర్రంశెట్టి పద్మావతి, W/o.సత్యనారాయణ (లేటు) అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా రుస్తుంబాద గ్రామపంచాయితీ R.S.No.420/35 య.0.25 సెంట్లు మరియు R.S.No.420/36 య.0.25 సెంట్లు ఈ రెండు నెంబర్లు గల ఆస్తి నా స్వార్జితపు ఆస్తి అయివున్నది. దీనిపై నాకు తప్ప ఎవ్వరికి ఏవిధమైన హక్కులులేవు. కావున నాకు చెందని ఈ దిగువ షెడ్యూలు దాఖలు భూమిలో ఎవరు ఏవిధమైన కార్యక్రమాలు చేసిన అవి చెల్లబడవు. అనే ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.
షెడ్యూలు : తూర్పు : యడ్లపల్లి పెంటయ్య గారి భూమి. **దక్షిణం :** నా తాలూకు భూమి. **పడమర :** బెల్లపుకొండ ఆరుద్ర, పులి రామచంద్రయ్య గార్ల భూమి. **ఉత్తరం :** పులి రత్తయ్య గారి భూమి.

యర్రంశెటి పద్మావతి

IN THE COURT OF THE PRIL. CIVIL JUDGE (JUNIOR DIVISION) TANUKU
I.A.4/2024 in O.S.No.149/2020

Between:
Mypala Joga Rao ...Plaintiff/Petitioner
And
Manepalli Sambasiva Rao & another ...Defendants/Respondents

పిటిషనరు/వాది తరపున వేయించిన ప్రకటన

యిందుమూలంగా 1వ రెస్పాండెంటుకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరులో కోర్టు ద్వారా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు సమన్లు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసినారు. కావున ఈ పేపరు ప్రచురణ తేది నుండి **30 రోజులలోపు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరు అయ్యి అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షములో పిటిషను విచారించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

గుడిమెట్ల వీర్రెడ్డి
తణుకు | వాది తరపు అడ్వకేటు
తేది.10-12-2024 సెల్: 9440607793

ప్రకటన
మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తణుకు
O.S.No.173/2023

వాది: యర్రంశెట్టి శ్రీనివాసరావు, GPA Holder, అల్లం విజయభాస్కరరావు
మరియు
ప్రతివాదులు : 1.దిరిసాల బాపిరాజు
2.దిరిసాల స్వామి గంగాధర్, S/o.బాపిరాజు, ప్రైవేట్ ఎంప్లాయి, డోర్‌నెం.2-56/2, యర్రంశెట్టి వారిపాలెం, H/o.రామన్నపాలెం, పెనుగొండ మండలం, పిన్:534324.
3.దిరిసాల నాగశివరాజు
4.దిరిసాల జగదీష్, S/o.బాపిరాజు, డోర్‌నెం.2-56/2, యర్రంశెట్టి వారిపాలెం, H/o.రామన్నపాలెం, పెనుగొండ మండలం, పిన్ : 534324.

వాది నుండి ది.20.06.2012 తో 1 to 4 ప్రతివాదులు మరియు 1వ ప్రతివాది భార్య ఏకస్తులై ది.20.06.2012 తేదీతో Rs.2,00,000/- నగదలు 145 చ॥గ॥ల స్థలం అందులోనే RCC Building రిజిష్టర్ తనఖా ద్వారా అప్పుతీస్కుని సొమ్ము చెల్లించనందున వాది GPA Holder అల్లం విజయ భాస్కర్ ద్వారా దావా చెయ్యగా 2వ ప్రతివాది 4వ ప్రతివాది కోర్టు వారి సమన్లు తీసు కొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు పబ్లికేషన్ ఆర్డరు చేసినందున ది.వి.17.12.2024 తేది ఉదయం గం.10.00 లకు 2వ ప్రతివాది, 4వ ప్రతివాది కోర్టు వారి ఎదుట హాజరయి వారి యొక్క అభ్యంతరము తెలియజేయవలసి ఉన్నది. 2,4 ప్రతివాదులు హాజరు కానిచో వారి పరోక్షమున కోర్టు వారు తీస్కునే చర్యలకు మీరు బాధ్యులుకాగలరు.

తణుకు | **బండారు సుబ్బారావు**
తేది.12.12.2024 | అడ్వకేటు, తణుకు
సెల్: 9381784461

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.1069/2023
O.S.No.478/2023

Between:
నత్తా గంగావర్ధనరావు ...పిటీషనర్/వాది
And
పితాని వెంకట ప్రసాద్ వగైరా ...రెస్పాండెంట్స్/ప్రతివాద్లు
1వ రెస్పాండెంట్/ప్రతివాది : పితాని వెంకట ప్రసాద్, S/o.భీమేశ్వరరావు, R/o.గుంపర్రు, యలమంచిలి మండలం, ప్రస్తుతం డోరునెం.3-5-7/28/7, తణుకు, ప.గో.జిల్లా.
2వ రెస్పాండెంట్/ప్రతివాది : పితాని దివ్యశ్రీ, W/o.వెంకట ప్రసాద్, R/o.గుంపర్రు, యలమంచిలి మండలం, ప్రస్తుతం డోరునెం.3-5-7/28/7, తణుకు, ప.గో.జిల్లా.

పిటిషనరు/వాది చేయించిన ప్రకటన

పై నెంబరు పిటీషన్‌లో 1,2 రెస్పాండెంట్లు అయి వున్నారు. సదరు పిటీషన్‌లో పిటీషనర్ మీ తాలూకు పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని తోడజప్తు చేయమని దాఖలు చేసినందున శ్రీకోర్టు వారు తోడజప్తు చేసియున్నారు. మీరు సదరు పిటీషన్‌లో నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని పిటిషన్ I.A.2/2024, Dt.18-11-2024 శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ పత్రికా ప్రకటన ద్వారా మీపై నోటీస్లు సమన్లు అమలు జరుపుటకు గాను ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి **30 రోజులలోపుగా** శ్రీకోర్టు వారి ఎదుట మీరు గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల సదరు పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

షెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు సబు రిజిష్ట్రార్‌లో చేరిన పాలకొల్లు మండలం, కాపవరం గ్రామ పంచాయితీ ఏరియాలోని జిరాయితీ పల్లం R.S.No.203/5లో పూ.రా.య.0-70 సెంట్లలో తూర్పు వైపు యం.0.35 ట్లు భూమికి హద్దులు **తూర్పు :** చెల్లబోయిన గంగాధర్, కాసా రుక్మిణి గార్ల భూమి. **పడమర :** చెల్లబోయిన వెంకటేశ్వరరావు గారి భూమి. **దక్షిణం :** పంటబోదీ, **ఉత్తరం :** చెల్లబోయిన పార్వతి గారి భూమి.
యీ హద్దుల మధ్య య.0.35 సెంట్లును భూమి ఇందలి సర్వే సహా..

ఎ.బాలరాజు
తణుకు | అడ్వకేటు, తణుకు
తేది.12-12-2024 సెల్: 9493955405